**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ. 13.07.2026** **సమయం19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. పౌరసత్వాన్ని నిర్ధారించే లేదా ఒక వ్యక్తిని విదేశీయుడిగా ప్రకటించే ప్రక్రియ నిష్పక్షపాతంగా ఉండాలని సుప్రీంకోర్టు ఈరోజు తీర్పు ఇచ్చింది.

2. శ్రీ రామజన్మభూమి ఆలయానికి అందిన విరాళాల దుర్వినియోగం ఆరోపణలపై తాజా పరిస్థితిపై నివేదికను సమర్పించాలని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని సుప్రీంకోర్టు ఈరోజు ఆదేశించింది.

3. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ , కేంద్ర రోడ్డు రవాణా , రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కలిసి ఈ రోజు లక్నో-కాన్పూర్ ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించారు.

4. మహిళల క్రికెట్‌లో, లార్డ్స్ మైదానంలో జరిగిన ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టు ఇంగ్లాండ్ జట్టుపై 270 పరుగుల భారీ తేడాతో చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది.

---

REV. SC CITIZENSHIP ASSAM

పౌరసత్వాన్ని నిర్ధారించే లేదా ఒక వ్యక్తిని విదేశీయుడిగా ప్రకటించే ప్రక్రియ నిష్పక్షపాతంగా ఉండాలని సుప్రీంకోర్టు ఈరోజు తీర్పు ఇచ్చింది. అస్సాంలోని ఫారిన్ ట్రిబ్యునళ్లచే 'విదేశీయులు'గా నిర్ధారణ అయిన 27 మంది దాఖలు చేసిన పిటిషన్ల విచారణ సందర్భంగా పై విధంగా వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్ , జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ 27 కేసులలో గౌహతి హైకోర్టు ఫారిన్ ట్రిబ్యునళ్ల ఉత్తర్వులను రద్దు చేసింది. పౌరసత్వాన్ని నిర్ణయించే లేదా ఒక వ్యక్తిని విదేశీయుడిగా ప్రకటించే ప్రక్రియ నిష్పక్షపాతంగా ఉండాలని , న్యాయ సూత్రాలతో రాజీ పడకూడదని సుప్రీంకోర్టు పేర్కొంది. చట్టబద్ధంగా భారత పౌరసత్వానికి అర్హత లేనివారు తప్పుడు వాదనలు , న్యాయ ప్రక్రియను దుర్వినియోగం చేయడం లేదా జాప్యం చేయడం ద్వారా పౌరసత్వాన్ని పొందకుండా చూడటంలో ప్రభుత్వానికి చట్టబద్ధమైన , బలమైన బాధ్యత ఉందని అంగీకరిస్తూనే, చట్టబద్ధమైన ప్రక్రియనే స్పష్టం చేసింది. ట్రిబ్యునళ్లు వారి కేసులను తిరిగి విచారించే వరకు పిటిషనర్లపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోకూడదని ఆదేశించింది.

NSD

REV. SC RAM MANDIR FUNDS

శ్రీ రామజన్మభూమి ఆలయానికి అందిన విరాళాల దుర్వినియోగం ఆరోపణలపై తాజా పరిస్థితిపై నివేదికను సమర్పించాలని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు

చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను సుప్రీంకోర్టు ఈరోజు ఆదేశించింది. అయోధ్య రామ మందిరానికి ఉద్దేశించిన విరాళాలను దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై సీబీఐ విచారణ కోరుతూ దాఖలైన పిటిషన్లపై కేంద్ర ప్రభుత్వానికి , ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వానికి , శ్రీ రామ్ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కు కూడా కోర్టు నోటీసులు జారీ చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ , జస్టిస్‌లు జయమాల్య బాగ్చి , వి. మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లను విచారించింది.

NSD

SC -MADRAS HC ORDER

తమిళనాడు రాష్ట్రంలో ఆవులను లేదా దూడలను వధించకుండా చూడాలని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు ఈ రోజు స్టే విధించింది. హైకోర్టు మే 27 నాటి ఉత్తర్వులను సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన జస్టిస్ విక్రమ్ నాథ్ మరియు జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు జారీ చేసింది. కాగా ఈ ఏడాది మే 28న బక్రీద్ సందర్భంగా లేదా మరే ఇతర రోజునైనా రాష్ట్రవ్యాప్తంగా ఆవులను లేదా దూడలను వధించకుండా చూడాలని అధికారులను ఆదేశిస్తూ హైకోర్టు ఇచ్చిన మే 27 నాటి ఉత్తర్వులను తమిళనాడు ప్రభుత్వం సవాలు చేసింది.

NSD

EVE UP - EXPRESSWAY

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ , కేంద్ర రోడ్డు రవాణా , రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కలిసి ఈ రోజు లక్నో - కాన్పూర్ ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి ముందు , వారు ఉన్నావ్‌లో ఎక్స్‌ప్రెస్‌వేను పరిశీలించారు. ఈ సందర్భంగా రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ మాట్లాడుతూ... అతి త్వరలోనే కొన్ని భారీ పరిశ్రమలు లక్నో వద్ద రానున్నాయని తెలిపారు.

బైట్: రాజ్‌నాథ్ సింగ్

NSD

TELANGANA-SINGARENI BHAROSA YATRA

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి , బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుతో కలిసి రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యాలయం నుంచి రెండు రోజుల 'సింగరేణి భరోసా యాత్ర 'ను ప్రారంభించారు. 50,000 మందికి పైగా సింగరేణి శాశ్వత కార్మికులకు , 30,000 మందికి పైగా కాంట్రాక్ట్ , అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి వారి భవిష్యత్ భద్రతపై భరోసా ఇవ్వడమే రేపటి వరకు కొనసాగే ఈ యాత్ర, లక్ష్యంగా ఉంది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల తర్వాత , వేలం లేకుండా నేరుగా ఒక ప్రభుత్వ రంగ సంస్థకు కేటాయించిన దేశంలోని ఏకైక బొగ్గు బ్లాక్‌గా

తాడిచెర్ల-II  నిలుస్తోందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ పట్ల , సింగరేణి భవిష్యత్తు పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చూపుతున్న ప్రత్యేక శ్రద్ధే ఈ చారిత్రాత్మక నిర్ణయానికి కారణమని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

బైట్: కిషన్ రెడ్డి

NSD

VICE PREZ - NCC

రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ ఈరోజు ఉపరాష్ట్రపతి భవన్‌లో ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ను కలసి నేషనల్ క్యాడెట్ కార్ప్స ( NCC), సైనిక్ పాఠశాలల గురించి వివరించారు. ఈ సందర్భంగా దేశ నిర్మాణానికి NCC చేసిన కృషిని ప్రశంసిస్తూ .. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కింద చేపట్టిన క్యాడెట్ మార్పిడి కార్యక్రమం జాతీయ సమైక్యతను బలోపేతం చేయడానికి ఒక అద్భుతమైన కార్యక్రమమని ఉపరాష్ట్రపతి అభివర్ణించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ స్వచ్ఛ భారత్ అభియాన్‌తో సహ NCC చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలను కొనియాడారు.

NSD

WOMEN CRICKET TEST

మహిళల క్రికెట్‌లో, లార్డ్స్ మైదానంలో జ రిగిన ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టు ఇంగ్లాండ్ జట్టుపై 270 పరుగుల భారీ తేడాతో చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. 457 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, నాలుగో రోజు ఇంగ్లాండ్ జట్టు అన్ని వికెట్లను కోల్పోయి కేవలం 186 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత్ నిన్న టీ-విరామ సమయంలో 7 వికెట్లకు 341 పరుగుల వద్ద తమ రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసి, ప్రత్యర్థికి 457 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. వికెట్ కీపర్-బ్యాటర్ యస్తికా భాటియా లార్డ్స్‌లో టెస్ట్ సెంచరీ సాధించిన తొలి మహిళా క్రికెటర్‌గా నిలిచింది.

NSD

PM- PHYSICS OLYMPIAD

కొలంబియాలోని బుకరామంగాలో జరిగిన 56వ అంతర్జాతీయ ఫిజిక్స్ ఒలింపియాడ్ (2026)లో స్వర్ణ పతకాలు సాధించిన భారతీయ బృందానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. దేశ యువశక్తికి ఉన్న అపారమైన సామర్థ్యానికి సైన్స్, పరిశోధనల పట్ల వారికి ఉన్న అంకితభావానికి ఈ విజయం మరో నిదర్శనమని ఆయన సామాజిక మాధ్యమం వేదికగా పేర్కొన్నారు.

NSD

IMD WEATHER- DAY

ఈరోజు అస్సాం , మేఘాలయ, బీహార్, గంగానది తీర పశ్చిమ బెంగాల్‌లలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే రెండు మూడు రోజులలో అరుణాచల్ ప్రదేశ్ , తూర్పు ఉత్తర ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, ఒడిశా, ఉప హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కిం ఉత్తరాఖండ్‌లలో కూడా భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆంధ్రప్రదేశ్, బీహార్, జార్ఖండ్, ఒడిశా, తెలంగాణ, అండమాన్ నికోబార్ దీవులు , జమ్మూ, కాశ్మీర్, లడఖ్‌లలో ఈ నెల 16వ తేదీ వరకు ఉరుములతో కూడిన మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది. కాగా, కోస్తా ఆంధ్రప్రదేశ్‌లోని అక్కడక్కడా వడగాలుల పరిస్థితులు కొనసాగే అవకాశం ఉండగా , ఒడిశా, తమిళనాడు, పుదుచ్చేరి కారైకల్‌లలో రేపటి వరకు వేడి , తేమతో కూడిన వాతావరణ పరిస్థితులు ఉంటాయని భారత వాతావరణ శాఖ పేర్కొంది.

NSD

MEA - POLAND

విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పశ్చిమ దేశాల కార్యదర్శి సిబి జార్జ్ ఈరోజు ఢిల్లీలో పోలాండ్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి వ్లాడిస్లావ్ , ఆ దేశ ఆర్థిక అభివృద్ధి, సాంకేతిక మంత్రిత్వ శాఖ సెక్రటరీ మిచల్ తో సమావేశమయ్యారు. ఈ విస్తృత చర్చలు భారత్-పోలాండ్ బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని

ప్రతిబింబించాయి. రాజకీయ సంబంధాలు , వాణిజ్యం,   పెట్టుబడులు, సాంకేతికత, రక్షణ,  సంస్కృతి,  అంతర్జాతీయ ఉగ్రవాదంపై పోరు వంటి పరస్పర ప్రయోజనం ఉన్న ఇతర రంగాలలో సహకారాన్ని బలోపేతం చేయడానికి తమ ఉమ్మడి నిబద్ధతను ఇరుదేశాలు పునరుద్ఘాటించాయి.

NSD

US-IRAN ATTACKS

పశ్చిమ ఆసియా అంతటా గత వారాంతంలో దాడులు తీవ్రతరం అయిన నేపథ్యంలో హోర్ముజ్ జలసంధిపై తమదంటే తమ నియంత్రణ ఉందని అమెరికా   , ఇరాన్ దేశాలు   ప్రకటించుకున్నాయి. దీని కారణంగా  ప్రాంతీయ భద్రత    , దౌత్య సంబంధాలను పునరుద్ధరించే ప్రయత్నాలపై సందేహాలు నెలకొన్నాయి. నిన్న ఒమన్ తీరంలోని హోర్ముజ్ జలసంధిలో ఇరాన్ ఒక కంటైనర్ నౌకపై దాడి చేయడంతో ఈ తాజా ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. అప్పటి నుంచి  ప్రపంచ చమురు, గ్యాస్ రవాణాకు కీలక మార్గమైన ఈ వ్యూహాత్మక జలమార్గం గుండా ఏ వాణిజ్య నౌకలూ ప్రయాణించడం లేదు. వాయు రక్షణ వ్యవస్థలు       ,  తీరప్రాంత రాడార్ కేంద్రాలు, క్షిపణి, డ్రోన్ కేంద్రాలు, చిన్న నౌకాదళ నౌకలతో సహా పలు ఇరాన్ సైనిక లక్ష్యాలపై రాత్రిపూట దాడులు చేసినట్లు అమెరికా పేర్కొంది. దీనికి ప్రతిగా , జోర్డాన్, బహ్రెయిన్, కువైట్‌లలోని అమెరికా సైనిక స్థావరాలతో పాటు ఒమన్‌లోని రాడార్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్నట్లు ఇరాన్ తెలిపింది.

NSD

EU-RUSSIA SANCTIONS

రష్యాపై కొత్త విడత ఆంక్షలు , ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధం , పలు అంతర్జాతీయ భద్రతా అంశాలపై చర్చించడానికి యూరోపియన్ యూనియన్ విదేశాంగ మంత్రులు ఈరోజు బ్రస్సెల్స్ లో సమావేశమయ్యారు. ఈ కూటమి విదేశాంగ విధాన అధిపతి , కాయా కల్లాస్ సమావేశానికి ముందు విలేకరులతో మాట్లాడుతూ.. 250 ఆంక్షల జాబితాలపై ఒప్పందం కుదుర్చుకోవాలని భావిస్తున్నామని తెలిపారు.

NSD

**US-IRAN ATTACKS**

**The United States and Iran have each claimed control of the Strait of Hormuz following a weekend of escalating attacks across West Asia, raising fresh concerns over regional security and efforts to revive diplomacy. The latest escalation began after Iran struck a container ship in the Strait of Hormuz off the coast of Oman yesterday. Since then, no commercial vessels have passed through the strategic waterway, a key route for global oil and gas shipments. The United States has said, it carried out overnight strikes on several Iranian military targets, including air defence systems, coastal radar sites, missile and drone facilities, and small naval vessels. Washington said the operation, which reportedly included one-way attack sea drones for the first time, was in response to Iran's attacks on commercial**

**shipping. Iran, in turn, said it targeted US military bases in Jordan, Bahrain and Kuwait, as well as radar installations in Oman. The Strait of Hormuz, the narrow entrance to the Persian Gulf through which nearly one-fifth of the world's traded oil and significant volumes of natural gas pass, has remained at the centre of the conflict, with shipping severely disrupted amid continued attacks and rising tensions.**

**WOMEN CRICKET RESULT**

**In Women's Cricket, Indian team led by Harmanpreet Kaur today recorded a historic win in one-off Test against hosts England at the Lord's. India defeated England comfortably by 270 runs in first-ever Women's Test held at Lord's. Chasing a target of 457 runs, the hosts were all out for 186 in their second innings before lunch on day 4. For India, Sneh Rana took 4 wickets, while Sayali Satghare, Kranti Gaud and Deepti Sharma bagged two wickets each. India had declared their second innings at 341 for 7 yesterday at the stroke of tea, giving a target of 457 runs. Wicketkeeper-batter Yastika Bhatia became the first woman to score a Test century at Lord's. India had scored 285 in their first innings while the hosts were all out for 170. In the first innings, Indian pacer Kranti Gaud had claimed 5 wickets**

**EU-RUSSIA SANCTIONS**

**European Union Foreign Ministers convened in Brussels today to deliberate on a fresh tranche of sanctions targeting Russia, the ongoing war in Ukraine, and an array of international security matters. Speaking to reporters ahead of the meeting, the bloc's foreign policy chief, Kaja Kallas, said they hoped to secure agreement on 250 listings. She added that work was also underway on the 21st**

**sanctions package. Ms Kallas stated that the proposed sanctions listings were a reaction to the attacks by Russia on the civilians recently. She noted that the ministers would also examine the plight of Ukrainian civilians reportedly held in Russian-controlled areas, including teachers and journalists, alongside prisoners of war and abducted children. Furthermore, Ms Kallas indicated that the Ministers will evaluate the EU's Black Sea strategy, focusing on collaborative efforts between Bulgaria and Romania to safeguard critical infrastructure and counter hybrid threats across the region. She added that the Foreign Affairs Council is anticipated to greenlight a new partnership mission for Armenia aimed at assisting the nation in countering hybrid threats and foreign information manipulation and interference. The geopolitical landscape of the West Asia is also featured on the agenda, with ministers scheduled to engage in discussions with Gulf partners regarding regional security and the prevailing situation in the Strait of Hormuz. She asserted that the Strait of Hormuz must remain open, that freedom of navigation must be upheld, and that no tolls or fees should be imposed on vessels transiting the waterway**

**VICE PREZ - NCC**

**Vice President CP Radhakrishnan was briefed on the National Cadet Corps and Sainik Schools by Minister of State for Defence Sanjay Seth at Uprashtrapati Bhavan today. Appreciating the NCC's contribution to nation-building, the Vice President described the Cadet Exchange Programme under Ek Bharat Shreshtha Bharat as an excellent initiative for strengthening national integration. He also lauded the NCC's community service initiatives, including Nasha Mukt Bharat Abhiyan and Swachh Bharat Abhiyan. The Vice President also welcomed the establishment of the NCC Alumni Association.**

**MEA - POLAND**

**Secretary (West) in External Affairs Ministry, Sibi George today met with Polish Secretary of State, Ministry of Foreign Affairs, Wladyslaw Bartoszewski and Under Secretary of State, Ministry of Economic Development and Technology, Michal Baranowski in Delhi. The wide-ranging discussions reflected the depth of the India-Poland Strategic Partnership. Both sides reaffirmed to shared commitment to strengthening cooperation across political engagements, trade and investment, technology, defence, culture, fight against global terrorism and other areas of mutual interest.**

**PM- PHYSICS OLYMPIAD**

**Prime Minister Narendra Modi has congratulated the Indian contingent for winning Gold Medals at the 56th International Physics Olympiad 2026 held in Bucaramanga, Colombia. In a social media post, Mr Modi said that their feat reflects yet another example of the limitless potential of nation's Yuva Shakti and their passion towards science and research. The Prime Minister further noted that it is**

equally commendable that in the last decade, Indian students have performed exceptionally well in the various editions of this platform.

**IMD WEATHER- DAY**

The India Meteorological Department (IMD) has issued an orange alert for heavy to very heavy rainfall over Assam, Meghalaya, Bihar and Gangetic West Bengal today. The IMD said that heavy rainfall conditions will also prevail over Arunachal Pradesh, East Uttar Pradesh, Nagaland, Manipur, Mizoram, Tripura, Odisha, Sub Himalayan West Bengal, Sikkim and Uttarakhand during next the two to three days. According to the Weather Department Andhra Pradesh, Bihar, Jharkhand, Odisha, Telangana, Andaman and Nicobar Islands, Jammu and Kashmir and Ladakh are very likely to experience thunderstorms accompanied by lightning and gusty winds till 16th of this month. Meanwhile, heat wave conditions are likely to prevail in isolated pockets over Coastal Andhra Pradesh, while Odisha, Tamil Nadu Puducherry and Karaikal will experience hot and humid weather conditions till tomorrow.

**TELANGANA-SINGARENI BHAROSA YATRA**

Union Minister for Coal and Mines G. Kishan Reddy, alongside BJP Telangana State President N. Ramachander Rao, launched the two-day 'Singareni Bharosa Yatra' from the state party headquarters. Running till tomorrow, this tour aims to reassure over 50,000 permanent Singareni workers and more than 30,000 contract and outsourcing staff about their future security. During a major workers' meeting at the Kothagudem Club, Union Minister Kishan Reddy

**highlighted the historic allocation of the Tadicherla-II coal block to the Singareni Collieries Company Limited (SCCL). He emphasized that since the Supreme Court's 2014 mandate requiring competitive bidding for all coal blocks to curb corruption seen during the previous UPA regime, Tadicherla-II stands as the nation's only coal block directly allocated to a public sector company without an auction. He credited Prime Minister Narendra Modi's special consideration for Telangana and the future of Singareni for this historic decision.**

**REV. SC RAM MANDIR FUNDS**

**The Supreme Court today directed the Special Investigation Team, SIT constituted by the Uttar Pradesh Government to submit a status report on alleged misappropriation of donations in Ram Janmbhumi Temple. The Court also issued notice to the Union Government, the Uttar Pradesh Government and the Shri Ram Janmbhoomi Teerth Kshetra Trust on petitions seeking a CBI probe into alleged embezzlement of donations meant for the Ayodhya Ram Mandir. A Bench headed by Chief Justice of India, Surya Kant and Justices Joymalya Bagchi and V. Mohan heard the petitions. Earlier on June 13, the Uttar Pradesh government constituted the three-member SIT at the request of the Shri Ram Janmabhoomi Teerth Kshetra Trust following allegations of misappropriation of temple donations. The panel comprises Lucknow Divisional Commissioner Vijay Vishwas Pant, Inspector General of Police Kiran S, and Special Secretary (Finance) Nel Ratan.**

**SC -MADRAS HC ORDER**

**The Supreme Court today stayed a Madras High Court order which directed the Tamil Nadu government to ensure that no cow or calf is slaughtered in the state. A bench of Justices Vikram Nath and Sandeep Mehta passed the order while hearing a plea filed by the state government challenging a May 27 order of the high court. The Tamil Nadu government challenged the May 27 order of the high court, which directed the state authorities to ensure that no cow or calf is slaughtered across the state either on the eve of Bakrid on May 28, or on any other day. In its petition, the state government termed the order contrary to the Tamil Nadu Animal Preservation Act, 1958. The Act permits the slaughter of cows aged over 10 years that are unfit for work and breeding, on the basis of a certificate issued by a competent authority.**

**REV. SC CITIZENSHIP ASSAM**

**The Supreme Court today ruled that the process of determining citizenship or declaring an individual a foreigner must be fair, while hearing a batch of petitions filed by 27 people who had been declared "foreigners" by Foreigners Tribunals in Assam. . A bench of Justice Vikram Nath and Justice Sandeep Mehta set aside the orders of the Gauhati High Court and the Foreigners Tribunals in the 27 cases. The Supreme Court said that the process of deciding citizenship or declaring a person a foreigner must be fair and cannot compromise judicial principles. It acknowledged that the State has a legitimate and compelling interest in ensuring that those not legally entitled to**

**Indian citizenship do not obtain it through false claims, misuse of legal process, or delay, but stressed that due process must prevail. It directed that no coercive action be taken against the petitioners until the tribunals rehear their cases. Among the petitioners were Sabitri Dey, Ajbahar Ali, Md Akbar Ali, Abeda Khatun and Anowara Khatun, who argued that they had been declared foreigners on hyper-technical grounds and minor discrepancies. The petitioners had challenged the tribunal orders before the Gauhati High Court and later the Supreme Court, relying on documents such as pre-1971 legacy records, electoral rolls and land records to establish their Indian citizenship.**